A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 150 గురువారం 28 డిసెంబర్ 2023 పేజీలు 4. వెల :4 /



## ఇకనుండి రూ.25 లక్షల వరకూ

# 'ఆరోగ్యశ్రీ'..!!

### -ఇకపై కొత్తగా క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ కార్డులు.

(ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 27:
ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పరిధిని విస్తరిస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇటీవల నిర్ణయం తీసుకున్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తూ సీఎం జగన్ ముందుకెళ్తున్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాడు-నేడు ద్వారా పెద్ద ఎత్తున సిబ్బంది నియామకంతో పాటు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. వివిధ రకాల పరీక్షలకు సైతం బయటకు వెళ్లే అవసరం లేకుండా అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేసారు. మరోవైపు ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరిస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకూ ఉన్న దానికంటే సుమారు ఐదు రెట్ల మేర ఉచిత వైద్యం అందించేలా ఆరోగ్యశ్రీని విస్తరించారు. ఇకపై 25 లక్షల వరకూ ఆరోగ్యశ్రీ కార్డుల ద్వారా ఉచితంగా వైద్యం అందించనున్నారు. వెయ్యి రూపాయలు దాటిన ప్రతి చికిత్సకు ఉచితంగా వైద్యం అందించేలా ఏర్పాట్లు చేసారు. ఇప్పటివరకూ ఉన్న 5 లక్షల పరిమితిని 25 లక్షలకు పెంచింది ప్రభుత్వం.. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ ద్వారా అందించే చికిత్సలతో పాటు రిఫరల్ ఆసుపత్రుల సంఖ్యను కూడా పెంచింది. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా తెలంగాణ, తమిళనాడు, కర్నాటకలోని మల్టీ స్పెషాలిటీ సేవలు అందించే పలు హాస్పిటల్స్‌లో కూడా ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు అందించేలా ఏర్పాట్లు చేసింది.సంవత్సరానికి 5 లక్షల ఆదాయం ఉన్న కుటుంబాలను కూడా ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకువచ్చింది. మొత్తం కోటీ 48 లక్షల కుటుంబాలు ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకువచ్చింది ప్రభుత్వం.. ఆయా కుటుంబాల్లోని సుమారు 4 కోట్ల 25 లక్షల మంది ప్రజలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ద్వారా 3 వేల 257 ప్రొసీజర్లకు ఉచిత చికిత్సలు అందిస్తుంది ప్రభుత్వం. గతంలో ఉచిత ఆరోగ్యశ్రీ సేవలు 748 ఆస్పత్రుల్లో అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లో కలిపి 2 వేల 513 హాస్పిటల్స్‌కు ఆరోగ్యశ్రీ సేవలు విస్తరించింది. హైదరాబాద్‌లో 85, బెంగుళూరులో 35, చెన్నైలో 16 ఆస్పత్రులతో కలిపి మొత్తం 204 ఆసుపత్రుల్లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తుంది. ఆరోగ్యశ్రీ పరిధి పెంచిన తర్వాత కొత్తగా క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డులను ఇంటింటికి అందిస్తుంది. ప్రస్తుతం ఈ కార్డుల మంజూరు శరవేగంగా జరుగుతుంది.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిధి విస్తరించిన తర్వాత కొత్తగా కార్డులు మంజూరు చేయాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. దీంతో క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డులను సిద్ధం చేసారు అధికారులు. ఈ నెల 19 నుంచి ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రారంభం అయింది. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కలిసి ఇంటింటికి వెళ్లి కార్డులు పంపిణీ చేస్తున్నారు. లేటెస్ట్ టెక్నాలజీతో అప్‌గ్రేడ్ చేసిన స్మార్ట్‌కార్డుపై క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే రోగికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయి. రోగికి ఉన్న సమస్యలు, గతంలో చేయించుకున్న చికిత్సకు సంబంధించిన వివరాలు, ఉపయోగించిన మందులు, ఇలా అన్ని అంశాలు పొందుపరిచి ఉంటాయి. దీని ద్వారా ఒక రోగి ఎన్నిసార్లు ఆసుపత్రికి వెళ్లినప్పటికీ వారికి ఎలాంటి వైద్యం అవసరమవుతుందనేది డాక్టర్లు సులువుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇక ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుతో పాటు ఆరోగ్యశ్రీ యాప్‌ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ సమయంలోనే లబ్దిదారుల మొబైల్ ఫోన్‌లలో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేస్తున్నారు సిబ్బంది.

ఈ యాప్‌లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీకి సంబంధించిన ఆసుపత్రుల వివరాలు, ఏ హాస్పిటల్‌లో ఏ రోగానికి వైద్యం అందుతుందనే అన్ని వివరాలు ఉంటాయి. ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి.? ఉచితంగా సేవలు ఎలా చేయించుకోవాలి.? వంటి విషయాలపై అవగాహన కల్పిస్తూ ముందుకెళ్తున్నారు. ఇప్పటివరకూ లక్షా 50 వేల కార్డుల పంపిణీ పూర్తయింది. ఇకపై మరింత వేగంగా కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం సూచించింది. కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. ప్రతి రోజూ నియోజకవర్గంలోని ఐదు గ్రామాల్లో ఆరోగ్యశ్రీ ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రతి వారం మండలానికి నాలుగు గ్రామాల చొప్పున ఏఎన్ ఎంలు, సీహెచ్‌వోలు,ఆశా వర్కర్లతో పాటు ప్రజాప్రతినిధులు స్మార్ట్ కార్డుల పంపిణీతో పాటు ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేస్తున్నారు. వచ్చే నెలాఖరు నాటికి ఈ కార్డుల పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్డు చేతిలో ఉంటే చాలు 25 లక్షల ఉచిత వైద్యం ఉన్నట్లే అని ప్రభుత్వం ప్రజలకు వివరిస్తుంది



# షర్మిల చేరికకు ముహూర్తానికి వేళాయె.!!

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 27:
వైఎస్ఆర్ టీపీ అధినేత వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరే మూహూర్తం ఆసన్నమైంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్ టీపీ విలీనం చేస్తారని వార్తలు వచ్చాయి.పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్, మల్లికార్జున ఖర్గేలతో భేటీలు జరగడంతో అప్పట్లోనే పార్టీ చేరడం జరుగుతుందని అందరూ భావించారు

4

# అసంతృప్తులు సహజమే:

## – సజ్జల

అమావతి,డిసెంబర్27



ఏ పార్టీలోనైనా కొన్ని అసంతృప్తులు సహజమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మా పార్టీ మంచి ఫామ్‌లో ఉంది కాబట్టే.. పోటీ చేయటానికి నాయకులు పెద్దసంఖ్యలో వస్తున్నారన్నారు. అసంతృప్తుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అసంతృప్తులు లేకపోతే అది చెల్లని పార్టీ అనుకుంటారని పేర్కొన్నారు. జనవరిలో విజయవాడలో భారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించ బోతున్నాం. అంబేద్కర్ ఆశయ సాధనలో వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ముందుంటుందని సజ్జల అన్నారు. పార్టీలో పోటీ ఉండడం మంచిదన్నారు. అలాగే పార్టీ అధికారంలోకి మళ్లీ వస్తుందన్న నమ్మకంతోనే పలువురు ఆశాభావులు పెరిగాని అన్నారు.

# టిడిపి కాపు ఉచ్చులో.. వైసీపీ ఇరుకుందా..?


ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 27:
2024 ఎన్నికల్లో కాపు సామాజిక వర్గం, రాష్ట్ర రాజకీయాలపై చూపబోయే ఇంపాక్ట్ విషయమై మూడు ప్రధాన రాజకీయ పార్టీలు కిందా మీదా పడుతున్నాయి. ఆ సామాజిక వర్గం ఓటు బ్యాంకు గంప గుత్తగా ఎటువైపు తిరుగుతుంది.?అన్న విషయమై ఎటూ తేల్చుకోలేకపోతున్నాయి.

టీడీపీని కమ్మ పార్టీగా చూడాల్సి వస్తే, వైసీపీని రెడ్ల పార్టీగా చూడాలి. ఆ లెక్కన, జనసేన పార్టీని 'కాపు' పార్టీగా చూడాల్సి వస్తుంది. అసలు రాజకీయాల్లో నిస్సిగ్గుగా ఈ కులాల ప్రస్తావన ఏంటి.. అంటే, కుల ప్రస్తావన లేకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయం చేయడం అసాధ్యం ఏ రాజకీయ పార్టీకి అయినా.

జనసేన పార్టీ వైపు కాపు ఓటు బ్యాంకు గంప గుత్తగా వెళుతుందేమోనన్న ఆందోళన వైసీపీకి వుంది. 2019 ఎన్నికలకీ, 2024 ఎన్నికలకీ చాలా తేడా వుంది మరి.! అయితే, 'కమ్మ' పార్టీ టీడీపీతో జనసేన అంటకాగుతున్న దరిమిలా, కాపు సామాజిక వర్గంలో చీలిక వస్తుందనే చిన్న నమ్మకం అయితే వైసీపీకి లేకపోలేదు.

మరోపక్క, కాపు సామాజిక వర్గాన్ని దువ్వడానికి నానా రకాల ప్రయత్నాలూ చేస్తున్నారు చంద్రబాబు. జనసేన రూపంలో తమకు అదనపు బలం సమకూరినా, కాపు సామాజిక వర్గం జనసేన పార్టీని గనుక ఓన్ చేసుకోకపోతే ఏంటి.? అన్నది చంద్రబాబు ఆందోళన.

వైసీపీ వైపు కాపు నేత ముద్రగడ పద్మనాభం వున్నారు. జనసేన వైపు కాపు నేత చేగొండి హరిరామజోగయ్య వున్నారు. ముద్రగడ




రేపో మాపో వైసీపీలో చేరతారు, వైసీపీ నుంచి పోటీ చేస్తారు కూడా. చేగొండి హరిరామజోగయ్యకు ఆరోగ్య పరిస్థితులు సహకరించడంలేదాయె.

జనసేనకు అనుకూలంగా హరిరామ జోగయ్య లేఖలు వదలడం తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో ఫేక్ లేఖల్ని సృష్టిస్తోంది వైసీపీ చాటుమాటుగా. వాటిపైన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా వైసీపీనే, జనసేన మీద సెటైర్లు వేస్తుండడం గమనార్హం. తీరా అవి ఫేక్ లెటర్స్ అని తేలిపోవడంతో వైసీపీ ఇమేజ్ పూర్తిగా డ్యామేజ్ అవుతోంది.

ఈ తరహా మైండ్ గేమ్స్ వల్ల వైసీపీకి అదనంగా ఒనగూడే ప్రయోజనం ఏమీ లేదని వైఎస్ జగన్ తెలుసుకుంటే మంచిది. ఆయన ఇలాంటివి ప్రోత్సహించకపోవచ్చు. కానీ, కింది స్థాయిలో కొందరి 'తుత్తర' వల్ల వైసీపీకి కాపు సామాజిక వర్గాన్ని దూరం చేసే ప్రమాదం లేకపోలేదు.



# ఆర్జీవీ తలతెస్తే రూ.కోటి'..

## కేసు నమోదు చేసిన పోలీసులు.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 27:
దర్శకుడు రాంగోపాల్‌వర్మ రూపొందించిన 'వ్యూహం' సినిమాపై తెలుగు రాష్ట్రాల్లో పెద్ద రచ్చ కొనసాగుతోంది. వ్యూహం సినిమాను ఆపాలంటూ కోర్టులో పిటిషన్ దాఖలు, ఆందోళనలు కొనసాగుతుండగా, హైదరాబాద్‌లో వర్మ కార్యాలయం ఎదుట టెన్షన్ వాతావరణం నెలకొంది. వ్యూహం సినిమాకు వ్యతిరేకంగా కొంతమంది ఆందోళనకు దిగారు. వ్యూహం మూవీ పోస్టర్లను తగలబెట్టారు. సినిమా బ్యాన్ చేయాలని నినదించారు. సమాచారం అందుకున్న పోలీసులు సైతం ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారుల్ని చెదరగొటారు కూడా. నిజానికి ఆర్జీవీ వ్యూహం మూవీపై సెన్సార్ కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది.

# ఓటర్ల జాబితా పంచాయితీకి పుల్‌స్టాప్.. డెడ్‌లైన్ చెప్పేసిన ఎన్నికల కమిషన్.!

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 27:
ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ జాబితా పంచాయతీకి తెరపడింది. ఓట్ల గల్లంతు, నకిలీ ఓట్లు, డబుల్ ఎంట్రీ ఓట్లు అంటూ అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీల పోటాపోటీ ఫిర్యాదులకి తెరపడింది. నిన్న అర్ధరాత్రితో ఓటర్ జాబితాపై అభ్యంతరాల పరిశీలన పూర్తయింది. తాజా జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదానికి రాష్ట్ర అధికారులు పంపనున్నారు. జనవరి 5వ తేదీన తుది ఓటర్ జాబితా విడుదల కానుంది. రాష్ట్రంలో ఒక పక్క పొలిటికల్ హీట్, మరోవైపు ఓటర్ జాబితాపై ఆరోపణలు.. కొన్నాళ్లుగా అధికార, ప్రతిపక్షాల మధ్య ఓట్ల పంచాయతీ నడుస్తోంది. డోర్ టూ డోర్ వెరిఫికేషన్ తర్వాత ముసాయిదా ఓటర్ జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా విడుదల చేసారు. ముసాయిదా జాబితా ప్రకారం రాష్ట్రంలో 4 కోట్ల 2 లక్షల మందిపైగా ఓటర్లు ఉన్నారు. అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి డ్రాఫ్ట్ ఓటర్ జాబితాకు సంబందించిన డ్రైవ్‌లను అందించారు. జిల్లాలు, నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటర్ జాబితాను పరిశీలించుకునేందుకు డిసెంబర్ 9వ తేదీ వరకూ గడువు ఇచ్చారు. అక్టోబర్ 27న డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను ప్రకటించింది ఎన్నికల కమిషన్. డిసెంబర్ 9 వరకూ జాబితాపై అభ్యంతరాలు, కొత్తగా ఓట్ల నమోదు, ఓట్ల తొలగింపు, ఓటు వేరే ప్రాంతానికి మార్చుకునేలా వెసులుబాటు కల్పించింది. వచ్చిన అభ్యంతరాల పరిశీలనకు ఈ నెల 26న గడువుగా పెట్టుకుంది. ఈ గడువు ముగియడంతో ఓటర్ లిస్ట్ వివాదాలకు ముగింపు పడినట్లుగా తెలుస్తుంది.

అక్టోబర్ 27న ప్రకటించిన ముసాయిదా ఓటర్ జాబితాపై వరుస ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారంటూ తెలుగుదేశం, వైఎస్సాఆర్సీపీ పార్టీలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనాకు పోటాపోటీ ఫిర్యాదులు చేసాయి. ఏపీ సీఈవోతో పాటు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు కూడా కంప్లైంట్ చేశారు ఆయా పార్టీల నేతలు. ముఖ్యంగా ఫామ్-7 ద్వారా అనధికారికంగా ఓట్లు తొలగిస్తున్నారని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ఓటర్‌తో సంబంధం లేకుండా ఓటు తొలగించేలా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసారని ఆరోపించారు. ఒకే వ్యక్తి వందలాది ఓట్ల తొలగింపునకు దరఖాస్తు చేసినట్లు ఆధారాలతో సహా సీఈవోకు సమర్పించారు. ఇక ఫామ్- 6 ద్వారా అర్హత లేనివారికి, ఒక్కొక్కరికి రెండు మూడు చోట్ల ఓట్ల కోసం అప్లై చేసినట్లు ఫిర్యాదులు చేశారు. ఒకే ఇంటి నెంబర్‌తో పదుల సంఖ్యలో ఓట్ల నమోదుకు దరఖాస్తు చేయడం వెనుక కుట్ర ఉందని రెండు పార్టీల నేతలు ఫిర్యాదు చేశారు. మరోవైపు తెలంగాణలో ఓటు వేసిన సుమారు నాలుగున్నర లక్షల మందికి ఏపీలో ఓటు ఉందని.. వెంటనే తొలగించాలని వైసీపీ నేతలు సీఈవోకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ఇలా లక్షలాది ఫిర్యాదులు ఎన్నికల కమిషన్‌కు అందాయి. గడువు ముగిసినా పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. ఆయా ఫిర్యాదులపై ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు విచారణకు ఆదేశించింది. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం బృందం కలెక్టర్లతో సమావేశంలో కూడా ఇదే అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. ఓటర్ జాబితాలో తప్పుల్లేకుండా చూడాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే ఓట్ల తొలగింపు లేదా కొత్త ఓటు నమోదు చేయాలని సూచించారు. దీంతో అత్యంత పకడ్బందీగా ఓటర్ జాబితా అభ్యంతరాలపై పరిశీలన చేసి జాబితా సిద్ధం చేశారు. ఈ జాబితాను కేంద్ర ఎన్నికల కమిషన్ కు పంపనున్నారు రాష్ట్ర అధికారులు.

కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం లభిస్తే జనవరి 5న ఫైనల్ ఎస్ ఎస్ ఆర్ విడుదల చేయనున్నారు. వచ్చే ఎన్నికలకు ఈ ఓటర్ లిస్ట్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. అయితే రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులు ఎంతమేర పరిష్కారం అయ్యాయనేది తుది జాబితా విడుదల తర్వాతనే స్పష్టత రానుంది.ఖ



# జిల్లా కలెక్టరేట్ ముందు ఎన్ హెచ్ ఐ 167 కె భాదిత రైతుల ధర్నా.

- భూముల నష్టపరిహారం పెంచకుంటే న్యాయస్థానం ఆశ్రయిస్తాం. - భూములకు తక్కువ ధర చెల్లించి రైతులకు అన్యాయం చేస్తున్నా ఎం. పి. ఎమ్మెల్యేలు.

- భాదిత రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 27:
కల్వకుర్తి – నంద్యాల 167%ఖ% జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన భాదిత రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారం బయటి మార్కెట్ ధరలో సగంకూడా రైతులకు అందడం లేదని , అధికారుల ఏకపక్ష ధోరణి వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని నంద్యాల మండలం పెద్ద కొట్టాల మాజీ సర్పంచ్ పి. జయ పాపిరెడ్డి, భాధిత రైతులు మహేష్ నాయుడు, బిళ్ళలాపురం రైతు లు శ్రీరాములు, గడ్డం మోహన్ కృష్ణ, కోటేశ్వరరావు, కొత్తపల్లి రైతులు భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.
బుధవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు వందలాదిమంది భాదిత రైతులు ధర్నా చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి – నంద్యాల 167%ఖ% జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం భూసేకరణ రైతులకు శాపంగా మారిందని, రైతుల ప్రమేయం లేకుండా జాతీయ రహదారి నిర్మాణం కోసం భూములు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. కనీసం గ్రామ సభలు పెట్టి భాదిత రైతులతో మాట్లాడే తీరిక, ఓపిక రెవిన్యూ, జాతీయ రహదారి అధికారులకు లేదని, వారే మా పొలం ధర నిర్ణయించి బ్యాంకులో డబ్బులు జమచేస్తాం తీసుకొండని భాదిత రైతులకు నోటీసులు ఇవ్వడం దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం నంద్యాల పట్టణానికి కేవలం రెండు, మూడు కిలోమీటర్ల దూరంలోనే మా విలువైన భూములు 167 %ఖ% జాతీయ రహదారి నిర్మాణంలో పోతున్నాయని, ఎకరం పొలం బయటి మార్కెట్ లో రెండు నుంచి ఐదు కోట్ల రూపాయల విలువ ఉందని, ప్రభుత్వం మాత్రం మార్కెట్ విలువ ఆధారంగా ఎకరాకు మూడు, ఆరు లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇస్తున్నామని నోటీసులు ఇవ్వడం ఎంత వరకు న్యాయం అని రైతులు నిలదీసారు. రైతులకు ప్రభుత్వం ఇంత అన్యాయం చేస్తున్నా ఎం. పి. ఎమ్మెల్యేలు మౌనంగా ఉండడం భాదిస్తుందన్నారు. మాకు సరైన నష్ట పరిహారం చెల్లించకుంటే న్యాయస్థానం ఆశ్రయిస్తామని భాదిత




రైతులు హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.
కలెక్టరేట్ వద్ద పెద్ద కొట్టాల, అయ్యలూరు, బిళ్ళళాపురం, కొత్తపల్లి తదితర గ్రామాల భాదిత రైతులు వచ్చి ప్రభుత్వం నిర్ణయంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రూరల్ సి ఐ దస్తగిరి బాబు, మూడవ పట్టణ సి ఐ నరసిహులు ట్రాపిక్ పోలీసులు అధిక సంఖ్యలో చేరుకొని రైతు ప్రతినిధులతో మాట్లాడి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడంతో రైతులు ధర్నా విరమించారు.



# గిరిజన శంఖారావం పోస్టర్లు విడుదల చేసిన షేక్షావలి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 27:
గిరిజన ప్రజా సమాఖ్య, విద్యార్థి సమాఖ్య వారి ఆధ్వర్యంలో జనవరి 7న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే గిరిజన శంఖారావం గోడపత్రికలను జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. గిరిజనులకు అన్ని విధాల నా తరఫున సహాయ సహకారాలు ఉంటుందని వారు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. షేక్షావల్లి కి జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మరియు రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీల పట్ల ప్రభుత్వం తీరు బాధ్యతా రాహిత్యం.

-ఆంధ్రప్రదేశ్ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములుకు వినతి పత్రం అందజేత

ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 27:
మెప్మా ఆర్పీల సంఘం,యుటిఎఫ్ సంఘాల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. డోన్ పట్టణంలో సి ఐ టి యు ఆధ్వర్యంలో అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 16వ రోజు బుధవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో కొనసాగింది. దీక్షా శిబిరం నుండి అంగన్వాడీ టీచర్లు,ఆయాలు ర్యాలీగా వెళ్లి స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర ఆర్థిక శాఖా మాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కార్యాలయం చేరుకొని అక్కడ ధర్నా నిర్వహించిన అనంతరం ఏపీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు గారికి వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శ టి.శివరాం మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు, యుటిఎఫ్ మాజీ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.ఎస్.బాబు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు సులోచన, రహమద్బి,సుమలత
మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు,ఆయాలు 16 రోజులుగా రోడ్డున పడి సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నా చర్చల పేరుతో దాటవేత వైఖరి అవలంబించడం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యమని ఏది ఏమైనా ప్రభుత్వం దిగివచ్చేదాకా పోరు ఆగదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ,పెండింగ్ లో ఉన్న164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయడం,మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు,మినీ వర్కర్లకు ప్రమోషన్లు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు,ఆఖరి వేతనంలో 50% పెన్షన్,హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టడం,ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచడం,సర్వీస్ లో ఉండి చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,బీమా అమలు,రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచడం,వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, ఎలిమెంటరీ స్కూళ్లకు ఇచ్చే విధంగా సెలవులు,వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచడం,గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయడం,పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు,2017




టీఏ బిల్లులు,ఇతర బకాయిలు చెల్లించడం,లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు అందించడం,ఓకే యాప్ ద్వారా విధులు నిర్వహించే విధానం అమలు తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.వై.సుబ్బరాయుడు,మండల కార్యదర్శి గోపాల్,మెప్మా ఆర్పీల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సుజాత,సునీత,కోశాధికారి జహీనాభి,నాయకురాళ్లు రమాదేవి,సరస్వతి,శశికళ, మంగమ్మ,మాసూంబి,చాంద్ బి,అంగన్వాడి టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

# మోకాళ్లపై నిలబడి మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరిపై నిరసన.

ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 27:
మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు బుధవారం విధులు బహిష్కరించి సమ్మె చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మున్సిపల్ వర్కర్స్




యూనియన్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప,ఉపాధ్యక్షులు పెద్ద ఎల్లయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా,అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలోనూ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికులను అందరినీ 6 నెలలలో పర్మినెంట్ చేస్తానని,సమాన పనికి సమాన వేతనం ఇస్తానని,పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ ను వారం రోజుల్లోనే రద్దు చేస్తానని,తమ ప్రాణాలను పణంగా పెట్టి పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కంటికి రెప్పలా కాపాడుతున్న మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికుల కాళ్లకు నమస్కరించినా తప్పు లేదని,వారికి లక్ష రూపాయల వేతనం ఇచ్చినా తక్కువేనని అన్నారని ఒకరకంగా చెప్పాలంటే మున్సిపల్ కార్మికుల పైన వరాల జడివానను కురిపించారని జగన్మోహన్ రెడ్డి గారి మాటలు విన్న మున్సిపల్ కార్మికుల ఆనందానికి అవధులే లేవని మంచి రోజులు వచ్చాయని సంబరపడ్డారని తీరా చూస్తే నాలుగున్నర సంవత్సరాలు ఆందోళనలతోనే కాలం గడిచిపోయిందని వాగ్దానాలు మాత్రం ఎండమావులుగా మిగిలిపోయాయని,జగన్మోహన్ రెడ్డి పదవీకాలం కూడా పూర్తికావస్తున్నదనిఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రెండవ ఛాన్స్ ఇవ్వడానికి కార్మిక వర్గం సిద్ధంగా లేదని వారే తెల్సుకోవాలని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్మికులను అందరినీ పర్మినెంట్ చేయాలి. సమాన పనికి సమానమేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,గ్రాట్యుటీ, పెన్షన్,బీమా సౌకర్యాలు కల్పించాలి. సర్వీస్ లో ఉంటూ అనారోగ్యాల పాలై మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు ఎక్స్గ్రేషియా చెల్లించాలి. పిఎఫ్,ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలి. ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలి. క్లాప్ ఆటో డ్రైవర్లకు 18,500 కనీస వేతనం ఇవ్వాలి. విలీన పంచాయతీలు,కరోనా,వరదల సమయాలలో తీసుకున్న కార్మికులకు ఆప్కాస్ వేతనాలు,హెల్త్ అలవెన్స్ అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో యేసు, రామారావు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# బి.ఆర్ .అంబేద్కర్ భవనం కొరకు రెండు ఎకరాలు స్థలం కేటాయించి, నిర్మాణం చేపట్టాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 27: నంద్యాల పట్టణం హెడ్ క్వార్టర్ లో ఎంపీ ,ఎమ్మెల్యే ల్యాండ్ నిధులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి రెండు ఎకరాల భూమిని కేటాయించి ,నిర్మాణం చేపట్టాలని, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ సభ్యులు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కి, ఆంధ్రప్రదేశ్ దళితసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము పాలెం శ్రీనివాస్ మెమొరండాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రీ .కృష్ణ బీజిల్లా ఉపాధ్యక్షులు ,గుర్రప్ప బీజిల్లా ప్రధాన కార్యదర్శి ,నరసింహులుబీ మండల అధ్యక్షులు, ప్రేమ్ కుమార్బీ కార్యదర్శి, జాన్సన్ పాల్గొన్నారు.
ఎంపీ ల్యాండ్ లోకల్ ఏరియా డెవలప్మెంట్ నిధులు 2023- 24 లో ఎంపీ ల్యాండ్ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో పార్లమెంటు సభ్యులకు ఒక్కొక్కరికి ఐదు కోట్ల రూపాయలు అడ్వాన్స్ మొత్తాన్ని విడుదల చేయాలని పార్లమెంటరీ ప్యానల్ ప్రభుత్వాన్ని కోరింది ,జిల్లా నోడల్ అథారిటీ అధికారులకు ఆదేశాలు జారీ చేసి, ఎంపీ ల్యాండ్లతో భవనం కొరకు రెండు ఎకరాల స్థలం కేటాయించి, భవన నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా నంద్యాల పట్టణంలో డిజిటల్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. కోవిడ్ -19 లో భాగంగా 2020 బీ2021 బీ2022 .సంవత్సరం ఎంపీ ల్యాండ్స్ నిధులు నిలుపుదల చేసింది. తిరిగి 2022లో ఎంపీ లాండ్స్ నిధులు ఒక్కొక్కరికి రెండు కోట్లు విడుదల చేయడంతో పథకం పునరుద్ధరించబడిందని తెలిపారుబీ ఎస్సీ అండ్ ఎస్టీల కొరకు ఎంపీ ల్యాండ్స్ 22.75% నిధులు తప్పనిసరిగా కేటాయించి, వారి విద్య ,వైద్య ,గ్రంథాలయాలు కమ్యూనిటీ హాల్లో కొరకు కేటాయించి ఖర్చు చేయాలని గైడ్లైన్స్ స్పష్టంగా తెలుపుతుంది. మినిస్ట్రీ ఆఫ్ స్టాటస్టిక్స్ మరియు ప్రోగ్రాం వారి ఆదేశాల మేరకు, జిల్లా అథారిటీ వారు అమలు కొరకు తమరు ఆదేశాలు, సూచనలు జారీ చేయాలని, ఈ నిధులు లాక్సబుల్ కాదని ,క్యారీ ఫార్వర్డ్ కొనసాగుతాయని ఈ సంవత్సరం మిగిలిన, మరుసటి సంవత్సరం కలుపుకొని అమలు చేయవచ్చుని, ఎంపీ లాండ్స్ గైడ్లైన్స్ తెలియజేస్తున్నాయని గుర్తు చేశారు. ఎంపీ ల్యాండ్స్ నిధులు ప్రజల ఉమ్మడి కార్యక్రమాల కొరకు విద్య, వైద్య ,గ్రంథాలయాలు, కమిటీ హాలు నిర్మాణం కొరకు ఖర్చు చేయవచ్చు అని, నోడల్ అథారిటీ అధికారులతో పార్లమెంటు సభ్యులు సూచనలు మేరకు ఖర్చు పెట్టొచ్చని, రాజ్యాంగం లో ఆర్టికల్, 275 బీ282 ద్వారా మరియు 2010 సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా ఎంపీ లాండ్స్ పైన పార్లమెంటు సభ్యులు సూచనల మేరకు అమలు చేయవచ్చుని, అమెండ్మెంట్ ,73, 74 అమెండ్మెంట్ భాగమే అని ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య రాష్ట్ర కమిటీ ఎమ్మెల్యే కి తెలియజేశారు..



# రేబిస్ వ్యాధి కోసం టీకాను కనుగోన్న శాస్త్రవేత్త డాక్టర్ లూయిూ పాశ్చర్ సేవలు చిరస్మరణీయం.

ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 27:
డోన్ పాత బస్టాండ్ లోఅర్బన్ హెల్త్ సెంటర్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆద్వర్యంలో డోన్ పాత బస్టాండ్ లో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ శభాష్ హుస్సేన్, ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్ఎండి సమీహుల్ల అధ్యక్షతన శాస్త్రవేత్త శ్రీ లూయిూ పాశ్చర్ జయంతి సందర్బంగా వారి చిత్ర



పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ ల్యాబ్ టెక్నీషియన్ హరినాథ్, మల్లెమాల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 16వ రోజుకు చేరిన అంగన్వాడి వర్కర్లు, ధర్నా ఎమ్మెల్యేకు వినతి పత్రం

గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు మరియు ఆయాలు వేతనాల పెంపుకై ధర్నా నిర్వహిస్తున్నారు. అయితే మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన చర్చలు విపులం కావడంతో ధర్నా కొనసాగించారు కాగా పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని గత నాలుగు సంవత్సరాలుగా ఇచ్చిన హామీని నిలబెట్టకోకపోవడంతో తాము ధర్నాకు పూనుకోవాల్సి వచ్చిందని వర్కర్లు పేర్కొన్నారు కాగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు మేరకు కనీస వేతనం మందూరు చేయాలని వారు కోరుకొన్నారు ప్రతిరోజు ఏదో ఒక రూపంలో ప్రజలు ఆకట్టుకునే విధంగా ధర్నా నిర్వహించడం జరుగుతుంది. కాగా బుధవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి తమ సమస్యలు నిర్ణయిస్తూ వినతి పత్రం అందజేశారు కాగా పనికి తగ్గ వేతనం లేకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎలాగైనా స్పందించి తమకు వేతనం పెంచాల్సిన వారు ఒక ప్రకటన కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు రోజా రమణి రమణమ్మ రమాదేవి జయ కుమారి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు.

-జిల్లా వ్యాప్తంగా 1.25 లక్షల మంది ఆడుదాం ఆంధ్రలో రిజిస్ట్రేషన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్27:
క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకని... జిల్లావ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను పండుగ వాతావరణంలో ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్సీ ఇసాక్ భాషా తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ.. యువతలో క్రీడోత్సాహాన్ని నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పోటీలు నిర్వహిస్తోందన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడాంశాలను తొలుత సచివాలయ స్థాయిలో పోటీల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారన్నారు. ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలకు నంద్యాల జిల్లాలో క్రీడాకారుల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఐదు క్రీడాంశాలలో తలపడేందుకు జిల్లా నుంచి ఒక లక్ష 25 వేల మంది క్రీడాకారులు వారి పేర్లను నమోదు చేసుకున్నారని, అత్యధికంగా క్రికెట్ క్రీడలో పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. క్రీడల ద్వారా గ్రామస్థాయి నుండి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడం, అలాగే క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం ఈ క్రీడల యొక్క ప్రధాన లక్ష్యాలని తెలిపారు.

# జనవరి 6వ తేది నుండి కార్తిక్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం-శిల్పా కార్తీక్ రెడ్డి.






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 27:
ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు శ్రీశైలం నియోజక వర్గంలో అన్ని మండలాలలో కార్తిక్ ప్రీమియర్ లీగ్ పోటీలను జనవరి నెల 6వ తేది నుండి ప్రారంభించడం జరుగుతుందని శ్రీశైలం నియోజక వర్గం ఎస్సార్సీపీ యువనేత శిల్పా కార్తిక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నంద్యాల పద్మావతి నగర్ లోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి పోటీల వివరాలను వెల్లడించారు. అనంతరం క్రికెట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు టీంల వారిగా క్రికెట్ కిట్లను శిల్పాకార్తీక్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా శిల్పాకార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... ఆడుదాం ఆంధ్రా రాష్ట్రంలో ఒక పండుగలాగా జరుగుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి యుపకుల్లో క్రీడాసూర్తిని నింపేందుకు, వారిలోదాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాపోటీలను నిర్వహించడం సంతోషంగా. ఉందన్నారు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం కల్పించేందుకు ఆడుదాం పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువకుల్లో ఆటలపట్ల ఆసక్తిచూపిస్తున్నారని, విశేష స్పందన లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శ్రీశైలం నియోజకవర్గంలో అన్ని మండలాల పరిధిలో ప్రతిభకలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కార్తిక్ ప్రీమియర్ లీగ్ పోటీలను జనవరి నెల 6వ తేది నుండి క్రికెట్ పోటీలతో ప్రారంభమై కబడ్డీ, బాడ్మింటన్, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు నగదు బహుమతులు. ట్రోఫీలను అందజేస్తామని తెలిపారు. క్రికెట్ తప్ప మిగతా పోటీలలో స్త్రీ, పురుషులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీయల్ డైరెక్టర్ డా.శశికళ రెడ్డి, మహానంది దేవస్థాన ఛైర్మన్ మహేశ్వరరెడ్డి, బండిఆత్మకూరు మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, బండి ఆత్మకూరు, మహానంది వైఎస్సార్సీపీ నాయకులు, పాల్గొన్నారు.

# వేట గాళ్లను అరెస్టు చేసిన ఆటవిశాఖ అధికారులు.



ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 27:
నంద్యాల జిల్లా, మహానంది మండలంలోని నల్లమల అటవీ ప్రాంతం చలమ రేంజ్, గాజులపల్లి బీట్, అంకాలమ్మ కుంట దగ్గర వన్యప్రాణాలను వేటాడేందుకు ప్రయత్నించిన వేటగాళ్లను అరెస్టు చేసిన అటవీశాఖ అధికారులు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం నాడు వన్యప్రాణులను వేటాడేందుకు ప్రయత్నించిన ఏడుగురు వేటగాళ్లను, వీరితోపాటు వేటాడేందుకు వినియోగించిన రెండు నాటు తుపాకులు, ఆరు తూటాలు, మూడు కత్తులు, రెండు గొడ్డల్లు, నాలుగు సెల్ ఫోన్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. వన్యప్రాణులను వేటాడితే ఏడేళ్ల నుంచి జీవితాంతం జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. నల్లమల లో అనుమానస్పదంగా తిరుగే వారిపై నిరంతరం నిఘా ఉంచామన్నారు. ఈ సమావేశంలో చలమ రేంజ్ ఎఫ్ ఆర్ వో చలమ రేంజ్ సిబ్బంది, నంద్యాల మొబైల్ పార్టీ సిబ్బంది మరియు ఎఫ్ ఎస్ ఓ జి టి డి లు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ కార్యాలయం మరమ్మత్తులు పూర్తి

బనగానపల్లె డిసెంబర్ 27
బనగానపల్లె మండల్ పరిషత్ కార్యాలయ ఆవరణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయము మన్మధుడు పనులు పూర్తయ్యాయి ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ బనగానపల్లె ఆకస్మిక తనిఖీ నిమిత్తం వచ్చినప్పుడు కార్యాలయం సరిగా లేకపోవడంతో మన్మధుడు చేపట్టాలని అక్కడే ఉన్న పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగ ను ఆదేశించారు దీంతో సుమారు ఎనిమిది లక్షలు కేటాయించడం జరిగింది. దీంతో పూర్తిగా కార్యాలయం అందంగా రూపుదిద్దుకుంది కాగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించేందుకు ఐసీడీఎస్ అధికారులు ఎదురుచూస్తున్నారు గతంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కృషితో సుమారు నాలుగు లక్షల రూపాయలతో సమావేశాలు నిర్వహించుకొనుటకు నూతనంగా ఒక షెడ్డు ఏర్పాటు చేశారు దీంతో కార్యాలయానికి మంచి మౌలిక వసతులు ఏర్పాటయ్యాయి

# నేటి నుండి నంది బాలోత్సవాలు ప్రారంభం.

-కార్యక్రమంకు ఏర్పాట్లు సర్వం సిద్ధం. -హాజరు కానున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రముఖులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 27:
నంది బాలోత్సవ ప్రథమ పిల్లల పండుగ నేటి నుండి రెండు రోజులపాటు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో రెండు రోజుల పాటు జరిగే నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం అయినట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్లో నంది బాలోత్సవం లోగోను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమరావతి బాలోత్సవం విజయవాడ కన్వీనర్ యూ.వి రామరాజు, నంది బాలోత్సవం గౌరవ సలహాదారు బి. శంకరయ్య, ప్రధాన కార్యదర్శి జి. నగేష్ లు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో మొదటిసారిగా ప్రభుత్వ ప్రైవేటు మిషనరీ కార్పొరేట్ స్కూలు విద్యార్థిని విద్యార్థులందరూ కొత్తగా జరుపుకునే పిల్లల పండగ నంది బాలోత్సవం డిసెంబర్ 28,29 తేదీలలో మున్సిపల్ టౌన్ హాల్ రామకృష్ణ డిగ్రీ కాలేజీ దగ్గర జరుగుతుందన్నారు. ఈ పిల్లల పండుగలో జూనియర్స్ సబ్ జూనియర్స్ సీనియర్స్ విభాగాలుగా 15, అకాడమీ 7 సాంస్కృతిక అంశాలలో 38 పోటీలు జరుగనున్నాయన్నారు. ఈ పోటీలలో సుమారు 50 విద్యాసంస్థల నుండి 2500 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. టౌన్ హాల్ లోని 3 సంస్కృతిక వేదికలు 3 అకాడమిక్ వేదికలు మొత్తం ఒకేసారి 6 వేదికలపై పోటీలు జరుగుతాయన్నారు. రెండు రోజులపాటు పిల్లల పండగలో పాల్గొంటున్న విద్యార్థులకు ఉపాధ్యాయులకు నిర్వహణ కమిటీ భోజన ఏర్పాట్లు చేస్తున్నదని, పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టీపిపేషన్ సర్టిఫికెట్ తో పాటు ప్రతి స్కూల్ కి ఒక జ్ఞాపిక (మెమొంటో) అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పిల్లల పండుగలో జరిగే 38 రకాల పోటీలలో విజేతలకు మెమొంటోలు, సర్టిఫికెట్స్ అందిస్తామని, ఈ పిల్లల పండుగ నిర్వహణలో నిర్వహణకు నిర్వహణ కమిటీ తోపాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, డాక్టర్లు, ప్రొఫెసర్లు, కాలేజీ విద్యార్థులు సుమారు 150 మంది ఆర్గనైజర్స్ గా, న్యాయ నిర్ణేతలుగా వాలెంటీర్లుగా సహాయపడేందుకు వస్తున్నారని వెల్లడించారు.
మొదటి రోజు డిసెంబర్ 28వ తేదీన ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నిసా 27 నంది గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత్రి ప్రముఖ పారిశ్రామికవేత్త ఎస్. సుజల డిఆర్ఓ పుల్లయ్య శిల్పా సహకర్ చైర్మన్ శిల్పా నాగిని రెడ్డి, రాఘవేంద్ర బ్యాంకు కోచింగ్ సెంటర్ అధినేత పి. దస్తగిరి రెడ్డి ప్రముఖ వైద్యులు కార్డియాలజిస్ట్ డాక్టర్ క్రాంతి చైతన్య ప్రముఖ ఈఎన్టి వైద్యులు దుర్గాప్రసాద్ లు హాజరౌతున్నట్లు తెలిపారు. రెండవ రోజు డిసెంబర్ 29వ తేదీన రాష్ట్ర మాజీ మంత్రి ఎన్ ఎం డి ఫారుక్, ఆర్ జి ఎం విద్యాసంస్థల అధినేత మిద్దె శివరామ్, జిల్లా



విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, ప్రముఖ ఇ ఎన్ టి వైద్యులు డా.ఎఎన్ శ్రీకాంత్, ప్రముఖ వైద్యులు డాక్టర్ గుర్రాల రవికృష్ణ, ప్రముఖ న్యాయవాది రామచంద్ర రావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ టి. నాగరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కామర్స్ లెక్చరర్ వెంకటేశ్వర్లు, బేతంచెర్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ మరియ దాస్ తదితరులు పాల్గొని వివిధ వేదికల కార్యక్రమాలని ప్రారంభించి బహుమతులు ప్రధానోత్సవం చేస్తారన్నారు. ఈ కార్యక్రమం లో నంద్యాల పట్టణంలోని విద్యాసంస్థల యాజమాన్యం తమ పాఠశాలలోని విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. విలేకర్ల సమావేశంలో నంది బాలోత్సవం ఆహ్వాన సంఘం గౌరవ సలహాదారులు రామరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. మౌలాలి, కోశాధికారి ఏం. గురుస్వామి, ఆహ్వాన సంఘం సభ్యులు మాదాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓ రంగారెడ్డిని తక్షణమే అరెస్టు చేసి విధుల నుంచి తొలగించి విచారణ చేపట్టాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 27:
కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారిగా కొనసాగుతున్న వి రంగారెడ్డి గారిని తక్షణమే విధుల నుంచి తప్పించి వారిపై చట్ట మరియు న్యాయపరంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు మరియు కర్నూలు జిల్లా కలెక్టర్ గారికి బహుజన టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. నేడు బహుజన టీచర్స్ ఫెడరేషన్ నంద్యాల ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్, జాతీయ మాల మహానాడు మరియు ఆఆ పౌండేషన్ పాల్గొని వారు మాట్లాడడం జరిగింది. ఎస్సీ ఉపాధ్యాయులైన సతీష్ కుమార్ ఆనంద్ మరియు శారదా దేవి లపై అక్రమంగా సస్పెండ్ చేస్తూ వారికి అలవెన్స్ మంజూరు చేయకుండా వేధించడం జరుగుతుంది. కావున ఎస్సీల పట్ల ఎస్సీ ఉపాధ్యాయుల పట్ల అగ్రవర్ణానికి చెందిన కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి అనుసరిస్తున్న విధానాలని తప్పుపడుతూ వారు చేస్తున్న నిరంకుశ చట్ట వ్యతిరేకమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి సొగరాజు మునెయ్య తెలిపారు. బహుజన టీచర్స్ ఫెడరేషన్ న్యాయ సలహాదారులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ గారికి న్యాయపరమైన సలహాలు అందిస్తూ అవసరమైతే గౌరవ న్యాయస్థానాల్లో కేసు వేయడానికి వారి పక్షాన ముందుండి న్యాయం జరిగేలా తగు సహాయం చేస్తామని చెప్పడం జరిగింది.
అంతేకాకుండా జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేయుచున్న రంగారెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు అయినందున వారు సాక్షులను ప్రేరేపించడం గాని, సాక్ష్యాలను తారుమార చేయడం గాని జరుగుతుంది కాబట్టి తక్షణమే అతనిని విధులు నుంచి తప్పించి చట్ట న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు మరియు కర్నూలు కలెక్టర్ వారికి విజ్ఞప్తి చేశారు.
అంతేకాకుండా వారిపై ఇదివరకే అనేక ఆరోపణలు వచ్చాయని ఉపాధ్యాయుల ట్రైనింగ్ అలవెన్సులు మరియు 10 వ తరగతి స్పాట్ అలవెన్సులు దాదాపు 70 లక్షలు స్వాహ చేశారని క్యాటరింగ్ కు సంబంధించి డబ్బులు చెల్లించకుండా క్యాటరింగ్ నిర్వహణ వారిని కూడా బెదిరించారని మీడియా మాధ్యమాల్లో ప్రచురితం కావడం జరిగింది. వారికి లీగల్ నోటీస్ కూడా ఇవ్వడం జరిగింది. ఇలాంటి




వ్యక్తిని ఎన్ని ఆరోపణలు వచ్చినా కూడా ఇలాంటి వ్యక్తిని అత్యంత పవిత్రమైన జిల్లా విద్యాశాఖ అధికారిగా కొనసాగించడం అత్యంత బాధాకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
తక్షణమే రంగారెడ్డి గారి పై చర్యలు తీసుకొని పక్షంలో జాతీయ మాల మహానాడు తరపున ఆందోళన కార్యక్రమం చేపడతామని జాతీయ మాలమహానాడు జాతీయ కార్యదర్శి సొగరజు మునెయ్య హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బాదితులు హిందీ టీచర్ సతీష్ కుమార్, శంకర్ రెడ్డి జాతీయ కార్యదర్శి సొగరాజు మునెయ్య, ఆ ఆ పౌండేషన్ రాజేంద్రప్రసాద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఎన్నికల ప్రచారాలను తలపిస్తున్న ఇరు పార్టీల కార్యక్రమాలు.

-గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేనాని.

-బాబు సూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ లు ప్రచారం.






ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు డిసెంబర్ 27:
శాసనసభ ఎన్నికలకు మూడు నెలలు సమయం ఉన్న అధికార వైసిపి ప్రతిపక్ష టిడిపి పార్టీల కు చెందిన నాయకులు పల్లెల్లో ఎన్నికల ప్రచారాలను తలపించే విధంగా అధిష్టానాల ఆదేశాల మేరకు అధికార పార్టీ వైసీపీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలోఅభివృద్ధి సంక్షేమంపై ప్రజలకు తెలియజేస్తూ ప్రచారాలు కొనసాగిస్తుండగా, మరోవైపు ప్రతిపక్ష పార్టీకి చెందిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అర్హులకు అందని సమక్షేమ పథకాలు రాష్ట్రంలో కుంటుబడిన అభివృద్ధిని ప్రజలకు వేలెత్తి చూపుతూ ఇరు పార్టీల నాయకులు ప్రచారాలను ముమ్మరం చేస్తున్నారు గురువారం దొర్నిపాడు మండలంలోని అర్జునపురం అమ్మిరెడ్డి నగర్ కొండాపురం భాగ్యనగర్ గ్రామాల్లో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భాగ్యనగరం గ్రామంలో బాబు సూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ రావడంతో ఇరు పార్టీల నాయకులు తారసపడడంతో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో సద్దుమణిగింది. భాగ్యనగర్ మన చెందిన టిడిపి నాయకుడు కొత్తపల్లి సురేంద్ర నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ దౌర్జన్యాలు దాడులు అక్రమ అరెస్టులు కేసులకు భయపడేది లేదని ఆమె అన్నారు. ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రభుత్వ అధికారులను పని మనుషులుగాఅధికార పార్టీ నాయకులు వాడుకుంటున్నారని ఆమె అన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికార పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు భాగ్యన గ్రామానికి రావడం జరిగిందని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి పాలన ఎమ్మెల్యే పనితీరును గురించి ప్రజలకు వివరిస్తామని ఆమె తెలిపారు. నోటీసులు ఇవ్వకుండా ప్రచారాన్ని అడ్డుకోవడం సబబు కాదని పోలీసులకు తెలియజేశారు పోలీసులకు సహకరిస్తామని ఆమె అన్నారు

# ఎమ్మెల్యే మంత్రి ఒకరిపై ఒకరు ఆరోపణలు.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం డిసెంబరు 27:
శ్రీశైలం దేవస్థానం అభివృద్ధి పనుల శంకుస్థాపన సమయంలో సభా వేదికపై మంత్రి కోట్టు సత్యనారాయణ, ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డిలు ఒకరిపై ఒకరు బహిరంగ ఆరోపణలు చేసుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి రూ. 215 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి శంకుస్థాపన చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కోట్టు సత్యనారాయణ, ఎమ్మెల్యే చక్రపాణిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులను ప్రారంభించారు మంత్రి. అయితే ఈ కార్యక్రమంలో తలెత్తిన మనస్పర్థల కారణంగా సభ వేదికగా మంత్రి, ఎమ్మెల్యేలు ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు.
మంత్రి, ఎమ్మెల్యేలు మధ్య జరిగిన మాటల దాడికి అక్కడ ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రైవేటు సత్రాలు, వీఐపీ కాటేజుల డిపాజిట్ల అంశమై మాట్లాడుతుండా వారిమధ్య వివాదం తలెత్తింది.



నిర్మాణ సమయంలో 50 లక్షలు డిపాజిట్ చేయాలంటూ మంత్రి కొట్టు సత్యనారాయణ నిర్ణయించగా.. 50 లక్షల డిపాజిట్ వీలుకాదని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ,ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మంత్రిపై బహిరంగ సభలో వాదోపవాదాలకు దిగారు. దీంతో కాటేజీల విషయమై మరోసారి ముఖ్యమంత్రి వద్ద చర్చిద్దామని సభలో మంత్రి సత్యనారాయణ తెలిపారు. దీంతో చిన్న విషయాన్ని ముఖ్యమంత్రి వద్దకు వెళ్లడం ఏంటనీ, దీనికి తాను ఒప్పుకోనని ఎమ్మెల్యే చక్రపాణి సభలోనే తేల్చి చెప్పారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# కొత్తూరు ఆలయ అభివృద్ధికి రెండు లక్షల 50 వేలు విరాళం.

ఆంధ్ర ప్రగతి పాణ్యం డిసెంబర్ 27: ప్రముఖ శైవ క్షేత్రం లక్షల ఐదు మంది భక్తుల ఆరాధ్య దైవంగా ఉన్న పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కి పనుల నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయలు విరాళంగా భక్తులు ఇచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రామకృష్ణ బుధవారం తెలిపారు. దేవస్థానం నందు భక్తుల సహకారంతో నిర్మిస్తున్న మహా ప్రాకారమునకు విశాఖపట్నం కు చెందిన కొమ్మనాపల్లి సత్యనారాయణ మరియు వారి సతీమణి నాగలక్ష్మిల కుమారుడు కృష్ణ చైతన్య వారి సతీమణి లక్ష్మీసుమిత్ర కుటుంబ సభ్యులు ఆలయ మహాప్రకార నిర్మాణనకు గాను రెండు లక్షల రూపాయలను నిత్య అన్నదానానికి 42 వేల రూపాయలను విరాళంగా ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామికి అందజేశారు. అదే విధంగా కర్నూల్ లో నివాసం ఉంటున్న తిమ్మాపురం వాసులు కీర్తిశేషులు ఉండేల



రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం వారి ధర్మపత్తి శ్రీమతి ఉండేలా ప్రమీల రెడ్డి 10016 రూపాయలను నిత్య అన్నదానానికి విరాళంగా ఇచ్చారని వారికి ఆలయ మర్యాదలతో అభిషేకం అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఢిల్లీ లో ప్రధానమంత్రి అధ్యక్షతన నిర్వహిస్తున్న నీతి ఆయోగ్ సమావేశాలకు హాజరైన కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

-నీతి ఆయోగ్ సమావేశాలకు దేశంలోని 5 రాష్ట్రాల నుండి 5 మంది కలెక్టర్ లు ఎంపిక

-ఎంపికైన 5 మంది కలెక్టర్ లలో కర్నూలు జిల్లా కలెక్టర్ ఒకరు

-ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తో కలిసి సమావే శాలకు హాజరైన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణ, రక్తహీనత పరీక్షలు, నివారణ చర్యలపై

గురువారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రధానమంత్రి కి నివేదించనున్న జిల్లా కలెక్టర్

కర్నూలు, డిసెంబర్ 27: ఢిల్లీ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి అధ్యక్షతన నిర్వహించిన నీతి ఆయోగ్ సమావేశాలకు కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన హాజరయ్యారు.నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థికాభివృద్ధి అంశాలపై జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ఈ నెల 26 వ తేదీ నుంచి 29 వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించడం జరుగుతోంది.... ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు దేశంలోని 5 రాష్ట్రాల నుండి 5 జిల్లాల కలెక్టర్ లు ఎంపిక అయ్యారు.. ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్, జార?ండ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి 5 గురు జిల్లా కలెక్టర్ లు హాజరు కాగా, ఆంధ్ర ప్రదేశ్ నుండి కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఈ సమావేశాలకు హాజరు కావడం విశేషం.గురువారం ప్రధానమంత్రి గారి ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్న కలెక్టర్ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కర్నూలు జిల్లాలో గ్రామ, వార్డ్ సచివాలయాల సహకారంతో బాల్య వివాహాల నియంత్రణకు జరుగుతున్న కృషి, బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం, 10 నుండి 19 సంవత్సరాల బాలికలకు, గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షల నిర్వహణ,రక్త హీనత నివారణకు పాఠశాలల్లో విద్యార్థులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ పంపిణీ, అంగన్వాడీల్లో గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పోషకాహారం అందించడం, విద్యాభివృద్ధి తదితర అంశాలపై భారత ప్రధాన మంత్రి, నీతి ఆయోగ్ చైర్మన్ శ్రీ నరేంద్ర మోడీ గారికి గురువారం కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు.ఇందులో భాగంగా బుధవారం



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ డా.కె.ఎస్.జవహర్ రెడ్డి గారితో కలిసి కర్నూలు జిల్లా కలెక్టర్ ఈ సమావేశాలకు హాజరయ్యారు.

# ఓటర్ల తుది జాబితా జనవరి 22న ప్రచురించడం జరుగుతుంది

**-జిల్లా రెవెన్యూ అధికారి**

**కె.మధు సూదన్ రావు**

కర్నూలు, డిసెంబర్ 27 :- ఓటర్ల తుది జాబితా జనవరి 22న ప్రచురించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు తెలిపారు.బుధవారం స్పెషల్ సమ్మరీ రెవిజన్ 2024 లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా రెవెన్యూ అధికారి కే మధుసూదన్ రావు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ క్లెయిమ్స్ మరియు డిస్పోజల్స్ డిసెంబర్ 26వ తారీకు పూర్తిచేసి ఓటర్ల తుది జాబితా 2024 వ సంవత్సరం జనవరి 5వ తారీఖున చేయవలసి ఉండేది కానీ ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు క్లెయిమ్స్ మరియు డిస్పోజల్స్ 2024 వ సంవత్సరం జనవరి 12వ తారీకు పూర్తిచేసి 2024 వ సంవత్సరం జనవరి 22వ తారీకు నాటికి ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. ఇంటింటి సర్వే మరియు స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా 2024 సంవత్సరమున జనవరి 22 వ తేది పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని అందుకు గాను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని డిఆర్ఓ తెలిపారు.కొంతమంది రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో ఆదోని,ఎమ్మిగనూరు ప్రాంతాలలో కొంతమంది సిబ్బంది ఇంటి వద్దకు వెళ్లకుండా ఫోన్ ద్వారానే సమాచారం తెలుసుకుంటున్నారని డిఆర్ఓకు తెలిపారు, అలాంటి సమస్య ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ



తెలియజేశారు. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులు కూడా బదిలీపై వెళ్లారని, కొంతమంది కూలీలు పనుల కోసం వలస వెళ్లారని అలాంటి వాటిని గుర్తించాలని పార్టీల ప్రతినిధులు డిఆర్ఓకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి, బిజెపి, టిడిపి, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# షర్మిల చేరికకు ముహూర్తానికి వేళాయె.!!

అసెంబ్లీ ఎన్నికలకు ముందు షర్మిలను పార్టీ లో చేర్చుకుంటే తెలంగాణ ఎన్నికల్లో మైనస్ అవ్వవచ్చనే ఆలోచనలో పార్టీ అధిష్టానం షర్మిల చేరిక అంశాన్ని హెూల్డ్ లో పెట్టింది.త్వరలో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఏపీలో పార్టీ లో నూతనోత్సాహం నింపాలంటే చరిష్మా కల్గిన నేతను జాయిన్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ క్రమంలో నేడు వైఎస్ షర్మిల ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏఐసీసీ నుండి పిలుపు కోసం ఆమె ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే షర్మిల భర్త బ్రదర్ అనిల్ ఢిల్లీకి చేరుకున్నారు. ఏ క్షణమైనా ఆమెకు ఏఐసీసీ నుండి పిలుపు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. రేపు అధికారికంగా కాంగ్రెస్ లో షర్మిల చేరే అవకాశం ఉందని సమాచారం. ఏపీ పీసీసీ అధ్యక్ష బాధ్యతలను షర్మిలకు ఇచ్చే అవకాశం ఉంది.
నేడు కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా షర్మిలను కాంగ్రెస్ లోకి ఆహ్వానించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. నాగపూర్ లో 138వ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే ఇవేళ ఏపీ కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ సమావేశం నిర్వహించారు. దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. సమావేశంలో ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, నేతలు పల్లంరాజు, రఘువీరారెడ్డి, చింతా మోహన్ హాజరైయ్యారు. రానున్న లోక్ సభ ఎన్నికలపై ప్రధానంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలోనే షర్మిల చేరికపైనా చర్చించినట్లు గా వార్తలు వచ్చాయి. సమావేశం అనంతరం ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జి మాణిక్యం ఠాగూర్ మీడియాతో మాట్లాడారు. ఏపీలో కాంగ్రెస్ ను పునఃనిర్మిస్తామని తెలిపారు. కాంగ్రెస్ సిద్ధాంతం నమ్మే వారికి స్వాగతిస్తామన్నారు. ఏపీలో 2024 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ నుండి బయటకు వెళ్లిన వారిని తిరిగి రావాలని ఆహ్వానిస్తున్నామని చెప్పారు. షర్మిల చేరికపై ఖర్గే నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కాంగ్రెస్ తో కలిసివచ్చే పార్టీలను ఆహ్వానిస్తామని, సీట్ల సర్దుబాటు గురించి ఎటువంటి చర్చ జరగలేదని ఠాగూర్ వెల్లడించారు.

# ఆర్జీవీ తలతెస్తే రూ.కోటి'.. కేసు నమోదు చేసిన పోలీసులు.

. కొన్ని సన్నివేశాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బెంగళూరులోని రివైజ్ కమిటీకి సిఫార్సు చేసింది. బెంగళూరులో వ్యూహం మూవీకి క్లీన్ యూ సర్టిఫికెట్ ఇచ్చారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఆఫీస్ ఎదుట ఆందోళన జరిగింది. లక్ష్మీస్ ఎన్టీఆర్ మూవీ సమయంలోనే ఆర్జీవీకి తగినశాస్తి జరగాల్సిందని మండిపడ్డారు ఆందోళనకారులు. చంద్రబాబు ఫ్యామిలీ టార్గెట్‌గా ఆర్జీవీ సినిమాలు తీస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.'వ్యూహం' సినిమా విడుదలపై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ చిత్రాన్ని ఓటీటీ, ఆన్‌లైన్, ఇంటర్నెట్ వేదికల్లో ఎక్కడా విడుదల చేయొద్దని ఆదేశించింది. ఈ మేరకు రామదూత క్రియోషన్స్, దర్శకుడు రాంగోపాల్ వర్మకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది. వ్యూహం సినిమాపై టీడీపీ నేతలు హైదరాబాద్ సిటీసివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ చిత్రానికి ఇచ్చిన సెన్సార్ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని కోరారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ప్రాంతీయ కార్యాలయం, రివైజింగ్ కమిటీ, రామదూత క్రియేషన్స్, నిర్మాత దాసరి కిరణ్ కుమార్, దర్శకుడు రాంగోపాల్ వర్మలను ప్రతివాదులుగా చేర్చారు. చిత్రం విడుదల కాకుండా నిర్మాతను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సినిమా వల్ల చంద్రబాబు ప్రాథమిక హక్కులకు భంగం కలగడంతో పాటు పార్టీ గౌరవం దెబ్బతింటోందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.
అయితే వర్మ తీసే సినిమాలన్ని రాజకీయ కోణంలో ఉండటంతో ఎప్పుడూ కూడా వివాదస్పదంగా మారుతుంటాయి. ఎన్నికల సీజన్ వస్తే చాలు ఆర్జీవీ సినిమాలు వరుసపెట్టి బయటకు వస్తుంటాయి. ఆర్జీవి తీసే సినిమాలు ఎప్పుడూ కూడా కాంట్రవర్సీగా మారుతుటాయి. ఇదిలా ఉండగా, ఈ మూవీ నవంబర్ 10న విడుదుల కావాల్సి ఉండగా, కోర్టు వివాదాలలో చిక్కుకుంది. ఇటీవల ఆ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ ని ఆర్జీవీ విజయవాడలో నిర్వహించారు. ఈ నెల 29న ఈ సినిమా విడుదల చేయాలని భావిస్తే టీడీపీ నేత నారా లోకేష్ కోర్టులో కేసు వేశారు. ఇప్పుడు ఈ కేసు విచారణలో ఉంది.ఈ నెల 28కి ఈ కేసు వాయిదా పడింది. ఇదిలా ఉంటే వర్మ కార్యాలయం వద్ద సోమవారం రాత్రి కొందరు టీడీపీ కార్యకర్తలు వెళ్లి నిరసన తెలియచేశారు.
ఈ నేపథ్యంలో ఈ వ్యూహం సినిమాపై టీవీ చానళ్లలో డిబేట్ కూడా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఒక టీవీ చానల్లో నిర్వహించిన డిబెట్‌లో అమరావతి జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) నాయకుడు కొలికపూడి శ్రీనివాసరావు రాంగోపాల్ వర్మ తల తెస్తే కోటి రూపాయలు నజరానాగా ఇస్తానని ప్రకటించారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. అయితే సదరు యాంకర్ అలాంటి మాటలు వద్దని, విత్‌డ్రా చేసుకోవాలని చెప్పినా శ్రీణివాసరావు వినిపించుకోలేదు. నాకు సమాజం కంటే ఏదీ ఎక్కువ కాదు.. అంటూ ఈ వ్యాఖ్యలు పదేపదే చేశారు. శ్రీనివాసరావు వ్యాఖ్యలపై వర్మ స్పందించారు. కొలికపూడి శ్రీనివాసరావు చేసిన ఈ వ్యాఖ్యలనే తన ఫిర్యాదుగా అధికారికంగా తీసుకోవాలని ఆ వీడియో బైట్ ని ట్యాగ్ చేసి మరీ ఆర్జీవీ ఏపీ పోలీసులకు పంపించారు. అలాగే శ్రీనివాసరావుపై పోలీసులకు ఫిర్యాదు చేశారుం

# సొంత ప్రయోజనం కోసం ఎవరినైనా బలిచేయడం జగన్ నైజం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్27:
తన సొంత ప్రయోజనం కోసం ఎవరినైనా బలిచేయడం జగన్ నైజమని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ పేర్కొన్నారు.
ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చెప్పేదొకటి, చేసేదొకటని రాష్ట్ర ప్రజలకు అడుగడుగునా మోసాలు చేశాడని వ్యాఖ్యానించారు.ఓట్లేసి గెలిపించిన పులివెందుల ప్రజల ముందు పరదాలు కట్టుకుని తిరిగే పరిస్థితి వచ్చిందని ఎత్తుకొని పెంచిన చిన్నాన్నను కిరాతకంగా హత్యచేసిన నేరస్థుల్ని కాపాడుతూ తల్లి- చెల్లిని సైత్తం తరిమేసి ద్రోహం చేశాడన్నారు.కడప స్టీల్ ప్లాంట్ ఊసే లేదని అన్నమయ్య డ్యాం బాధితుల్ని నట్టేట ముంచడాని
కృష్ణా, తుంగభద్ర జలాలపై హక్కుల్ని ధారాదత్తం చేసి రాయలసీమ ప్రాజెక్టులకు ద్రోహం చేశాడని, నమ్మిన ఎమ్మెల్యేలకు ఓట్లేసిన దళితులు, మైనార్టీలకు ద్రోహం చేసి సిటిజన్ బిల్లుకు పార్లమెంట్ లో ఓటు వేశాడని గుర్తు చేశారు.యువతకు జాబ్ క్యాలెండర్ ఇస్తానని ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తానని మోసం చేశాడని మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతానని నమ్మబలికి మద్యం ఆదాయాన్ని బ్యాంకులకు తాకట్టు పెట్టినాసిరకం మద్యం పోసి మహిళల మాంగల్యాలు తెంచుతు ప్రతి వర్గాన్ని ప్రతి మనిషిని నమ్మించి మోసం చేసిన ఘనత జగన్ కు దక్కుతుందన్నారు.
రాష్ట్ర ప్రజలు జగన్ ఛీకొట్టి తరమడానికి మూడు నెలలు సమయమే ఉందని
రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు మనియర్ ఖలీల్.మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ముల్లా ఇలియస్ తదితరులు పాల్గొన్నారు.

